ChimataMusic.com

# మల్లెలవేళ.. అల్లరి వేళ..

**చిత్రం: జూదగాడు (1979)**

**పాడినవారు: G ఆనంద్,P సుశీల**

**గీతరచయిత: ఆచార్య ఆత్రేయ**

**సంగీతం: చక్రవర్తి**

---

**పల్లవి:**

మల్లెలవేళ.. అల్లరి వేళ..

మల్లెలవేళ.. అల్లరి వేళా..

మదిలో మన్మథ లీల..

నీవు నేనైన వేళా..

ఉండి పోవాలి ఇలా..ఇలా..

ఉహుహు హుహుహూ..

మల్లెలవేళ.. అల్లరి వేళా..

మదిలో మన్మథ లీల..

నీవు నేనైన వేళా..

ఉండి పోవాలి ఇలా..ఇలా..

ఉహుహు హుహుహూ..

## చరణం 1:

ఒక యమున నేడు పొంగింది..

ఒక మధుర మురళి మ్రోగింది..

యమునా తటిలో.. మురళీ రవళి..

ఒక రాగమేదో ఝుమ్మంది..

ఒక రాధ మనసు ఝల్లంది..

బృందావనిలో.. అందాలొలికే..

ఆ రాధా మాధవ రాసక్రీడలే..రసడోలలూగించు వేళ..

ఉహుహు హూహూ..

మల్లెలవేళ.. అల్లరి వేళా..

మదిలో మన్మథ లీల..

## చరణం 2:

ఒక నింగి వలచి చేరింది..

ఒక నేల ముద్దులాడింది..

నింగీ నేల.. మురిసీ మెరిసి..

ఒక మబ్బు ఉబ్బి ఉరిమింది..

అది పెళ్ళి మేళమయ్యింది..

దివిలో మేళం.. భువిలో తాళం..

ఆ మేళతాళాల మేళవింపులో.. జగమెల్ల దీవించు వేళ..

ఉహుహు హూహూ..

మల్లెలవేళ.. అల్లరి వేళా..

మదిలో మన్మథ లీల..

**నీవు నేనైన వేళా..**

**ఉండి పోవాలి ఇలా..ఇలా..**

**ఉహుహు హుహూ..**

**మల్లెలవేళ.. అల్లరి వేళా..**

**మదిలో మన్మథ లీల..**